# ఎయిత్ రెండర్!

రవి శంకర్



ప్రపంచంలోగల వింతలెన్ని' అని గనుక ఎవరినైనా ప్రశ్నిస్తే 'ఏడు' అని సమాధాన మిస్తారు. కాని అదే రాంబాబు స్నేహితులను ప్రశ్నిస్తే 'ఎని మిది' అని తడుముకోకుండా జవాబిస్తారు.

ఎనిమిదవ వింత ఏమిటంటే రాంబాబుకు ఉద్యోగం దొరకటమే. 'తివిరి యిసుమున తైలంబు తీయవచ్చును, తిరిగి కుందేటికొమ్ము సాధింప వచ్చుగాని రాంబాబు ఉద్యోగం సంపాదించడం కష్టం' అని అతని మిత్రులు ఎప్పుడో తేల్చిపారేశారు.

అంటే రాంబాబుకు డిగ్రీలు లేవని మాత్రం అనుకోవడానికి (లేక) అనుమానించ డానికి వీల్లేదు.

మన ప్రభుత్వం వారు 'పద్మశ్రీ' బిరుదుల్ని విపరీతంగా పంచి పెట్టినట్లు యూనివర్సిటీ వారుకూడ రాంబాబుకు 'డిగ్రీ'నే ఉదారంగా ఈజీగా యిచ్చి పారేశారు.

రాంబాబుకు ఇష్టమైన గొట్టం ప్యాంటు అంటే చిరాకు.

జాకెట్లలాంటి బొమ్మల చొక్కాలు అసలు తొడగడు.

పిచ్చుక గూడులాంటి క్రాపింగు అసలే లేదు. అసలు ఆ మాటకొస్తే క్రీమ్, బెరికాటన్ లాంటి బట్టలు అసలు వేయడు.

పన్నెండు గజాల గొట్టం ప్యాంటు బదులు 'ఇరవై నాలుగు' గజాల ఖద్దరు పైజమా. ఖద్దరు లాల్చీ వేస్తాడు.

పక్కపాపిటి తీసి తలను నున్నగా దువ్వుతాడు.

పరీక్షల ముందు పదార్థాలు, ఎలక్షన్ ముందు నాయకులు దేవుడి గుడికి వెళ్ళి పున్న కుంకుమ అంతా ముఖానికి పట్టించుకున్నట్టుకాక, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఆపద మొక్కుల వాడి గుడికి వెళ్ళివస్తుంటాడు.

రాంబాబుకి ఒక పెద్ద చెడ్డ అలవాటు వుంది. అదేమంటే ప్రతిరోజూ దిన పత్రికలు చదవటమే.

శృంగార సాహిత్యాన్ని ప్రచురించిన పుస్తకాలంటే రాంబాబుకు పరమ అసహ్యం. అటువంటి పుస్తకాలను చూసినా అసహ్యంగా చూస్తాడు. సెక్స్, సెంటిమెంట్స్ గుప్పించేటి వ్యాపారదృష్టితో తీస్తున్న ఈ సినిమాలు యువతరాన్ని పతనస్థితికి దిగజారుస్తున్నాయని రాంబాబు అభిప్రాయము. అందుకే రాంబాబుకి సినిమాలంటే ద్వేషం. వాటిని గురించి మాట్లాడేవాళ్ళంటే అసహ్యం - కోపం - ద్వేషం.

రాంబాబు శాస్త్రిగారి దీక్షతో ఉద్యమం విని అన్నం మానేసి 'గోధుమ రొట్టె'లు తిని అరాయించుకోలేక ఆరు రోజులపాటు యమ యాతన పడ్డాడు.

'ఎక్కడికి వెళ్ళాలన్నా కాళ్ళున్నాయి ! కావలసినంత ఓపిక వుంది. అంతకంటే ఇంకేమి కావాలి ?' అంటాడు.

అన్ని అర్హతలున్నవాడు మన దేశంలో ఏ పదవికి పనికిరాడు అన్నట్లుగా అన్ని క్వాలిఫికేషన్స్ వున్న రాంబాబు ఎందుకు పనికిరాడని అతని స్నేహితులు నిర్ణయించేశారు.

'భారత దేశంలో ఏనాటికైనా పిడికెడు అన్నం పెట్టేది ఇందిరమ్మ కాంగ్రెస్సే' అన్న నిర్ణయానికి వచ్చాడు.

'లంచగొండి తనాన్ని ప్రజలే నిర్మూలించాలి' అన్న ఇందిరమ్మ మాటలు విని జై కొట్టేశాడు.

మన రాంబాబుకు పారిభాషిక పదాలకు అర్థం తెలదు.

ఇదండీ :

మన రాంబాబు స్వభావ సమగ్రస్వరూపము.

కొత్త కాంగ్రెస్ ఎన్నికలలో ఘన విజయం సాధించింది. కాని మన రాంబాబు మటుకు ఇంత వరకు వుద్యోగం సంపాదించడంలో విజయం సాధించలేదు.

ఎప్పుడూ ఆలోచించకుండా చెయ్యెత్తే ఎమ్. ఎల్. ఏ. కు హఠాత్తుగా ఆలోచన వచ్చినట్లుగా ఓ ఆలోచన వచ్చింది.

'తను నిజంగా బి. ఎ. ఫస్ట్‌క్లాస్‌లో ప్యాస్ అయ్యాడా ?'

వెను వెంటనే పట్టాతీసి, కళ్ళు నులుముకొని తన పేరును స్పెల్లింగ్‌తో సహా చదువుకొని అను మానం తీరక రిజల్ట్సు పేపరు కటింగ్ తీసి హాల్ టికెట్ నెంబరుతో సరిచూసుకొని అప్పుడు తృప్తి పడ్డాడు.

'మరి తానెందుకు ఉద్యోగం సంపాదించుకోలేక పోతున్నాడు ?' ఎప్పుడూ కునికిపాట్లు పడుతూ నిద్రపోయే మెదడ్నాయి అనుకోకుండా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తే ఎంత మురిసి పోయేవాడో రాంబాబు. ఇన్నాళ్ళకు తనకు ఈ ప్రశ్న తట్టినందుకు తనకు తానే అభినందించుకొన్నాడు. అప్ప్రలాజును తక్షణం కలుసుకోవాలని నిర్ణయించుకొన్నాడు.

ఇక్కడ దిగ్రేట్ అప్ప్రలాజు గురించి పాఠక మహాశయులకు పరిచయం చేయక తప్పలేదు.

అప్ప్రలాజు గూర్చి పరిచయం చేస్తున్నాను


"నమస్తే ! లోపలికి రండి ! ఆహా, ఈ రోజు చాలా సుదినము. మీరిద్దరూ కలిసి వచ్చారంటే ఏదో కారణం వుండి వుంటుంది మాట."



"అవునండి ! మీరన్నది నిజమే ! శ్రావణ మాసం వస్తున్నది కదండి ! మంగళగౌరీ నోములు వున్నాయి గదా ! అందుకని చీరెలు కావలసి వచ్చాయి. (విజయవాడ)

అశోక్ స్టోర్సువారు ప్రతి ఆషాఢ మాసంవలెనే ఈ సారికూడా తగింపు ధరలు యిస్తున్నారు. మీరుకూడావస్తే మంచిచీరలు సెలెక్టు చేస్తారు అని యిలా వచ్చాము."

"ఆశ్చర్యంగా వుందే, నేనూ అక్కడికే బయలు దేరాను. నిన్న మా ఇంటి ప్రక్క వాళ్ళు మంచి చీరలు చాలా తక్కువ ధరకు తెచ్చారు. పదండి ఆలస్యం ఎందుకు ?"

పీతాంబరం గురించి చెప్పకపోతే ఉ ప్పులేని పప్పులా ఉంటుంది.

అప్పలాజు పీతాంబరంల్లి మ ఏ వన్న దూ వయోధ్యే అప్పలాజు పీతాంబర బొటాబొటి మార్కులతో ప్యాసు అనిపించారు. న్నికల్లో పోటీ చేసిన వాళ్ళు ఒక్క ఓటు తేడా గెల్చినట్లు! అప్పలాజు ఆరుసార్లు పి.యు.సి. దండయాత్ర చేసి ఆఖరికి రాంబాబు పేపర్ల చూస్తేవాని 'పాస్' అనిపించాడు.

పీతాంబరం అన్ని ఉ త్తరాగితా ఇచ్చి కూడా పరీక్ష ప్యాసయ్యాడు.

* * *

మనదేశం మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయి కూడా ఏమి సాధించన్ను యాటవనహారు ఇంటర్వ్యూలకు హాజరై కూడా రాం బు ఉద్యోగం మాత్రం దక్కించుకోలేక పోయాడు. అదే అప్పలాజు ఒకే ఒక ఇంటర్వ్యూకు వెళ్ళి కోటలో పాగా వేశాడు.

మాటవరహారవ ఇంటర్వ్యూ ఎలా రిగిందంటే.

'నయాగార జలపాతం ఎక్కడుం ?'

ఈ ప్రశ్న విన్న రాంబాబుకు సిగ్గువేసింది! వస్తు క్లాసు డిగ్రీ హోల్డరును ఎవరు ని ఐదవ క్లాసు కుర్రాడిని అడిగినట్లు అడగడ యేమిటి! 'బహుశా ఈయనకు బోవలు బాగా వ్రమో!' అని సరిపెట్టుకున్నాడు.

రాంబాబు సరిగా సమాధానమిచ్చా .

రాంబాబు సమాధానం సరియైనది నా? కాదా? అన్న సంశయంలో పడిపోయాడు.

'గుమ్మడి ఎప్పుడు పుట్టాడు?' ని ఓ ప్రశ్న.

ఉలిక్కి పడ్డాడు. గాంధిగారు పు తేదీ అడిగా రనుకొని 'అక్టోబరు రెండు' అ సమాధాన మిచ్చారు.

'గాంధి పుట్టిన తేదికాదు అడుగు సినియాక్టర్ గుమ్మడి పుట్టినరోజు' హేళనగా అ యి.

'నాకు తెలియదు' అన్నాడు రాం బు.

"పద్మశ్రీ బిరుదు మొట్ట మొదటి రిగా ఎవరి కిచ్చారు? ఎవ్వరిచ్చారు?'

ఈసారి రాంబాబుకు చికంగా ఒక మండింది. వీడెవడో సినిమా పిచ్చోడిలా ఉన్నా కొని ఉండ బట్టలేక 'ఏమండి ఇది ఏదైనా సిని కంపెనిలో ఉద్యోగానికిఇంటర్వ్యూ చేస్తున్నార లేక గవర్నమెంటువారి ఉద్యోగానికా?' తీక్షణంగా ప్రశ్నించాడు.

అందుకే రాంబాబుకు ఉద్యోగ రాలేదు! రాంబాబుకే కాదు అలాంటి వారికి ఎ టికి రాదు.

అప్పలాజు మటుకు గుమ్మడి పుట్టిన తేదితో పాటు ఘడియ, విఘడియలతో సహా చెప్పాడు.

పద్మశ్రీ బిరుదు అసలు ఎవరు కని పెట్టారు. ఎవరు సెకండ్ చేశారు. ఎన్నిఓట్ల మెజారిటీతో నెగ్గింది. మొట్ట మొదటి సారిగా ఎవ కి వచ్చింది విపులంగా చెప్పాడు.

'నయాగరా జలపాతం' ఇండియా లో ఉన్న దని గట్టిగా చెప్పాడు.

అప్పలాజుకు తాలూకాలో ఉద్యోగం వచ్చే కూర్చున్నా ం.

సింది

* * *

ఎని లలో గెలిచిన అభ్యర్థిని ఓడిపోయిన అభ్య ర్థి లించేసు ని పూలదండలతో ముంచి ఎత్తే భినందించినట్లు అప్పలాజు ఉద్యోగవార్త వినగా పీతాంబరం అప్పలాజును కౌగలించేసు కొని చిన్నపార్టీ (మందు) గూడా ఏర్పాటు చేశా .

అది చూసి రాంబాబు కించెత్తు విస్వోర పడ్డాడు! ముక్కు వ వేలేసుకొని 'ఔరా' అని అనుకొన్నాడు. నికి తగిన కారణం లేకపోలేదు:

స లోం పుట్టినరోజులు ఇద్దరూ పోటా పోటీగ నిర్వహించేవారు! ఒకరు మంత్రిగారిని పిలిచి ఘనంగా సన్మానించి పొగనంపితే మరొకరు ఆ మం గారి ప్రత్యర్థి ఎవరా అని గాలించి అతని లిచి అంతకు రెండింతలు ఘనంగా సన్మాని వారు.

అ టి అప్పలాజు, పితాంబరం ఇప్పుడు ప్రాణస్నే తులు. న్నికలు(మధ్యంతర) తరువాత గా గ్రెస్ సభ్యులు కొత్తకాంగ్రెస్లో చేరిపో క పీతాంబరం ముతావళ్ళంతా అప్పలాజు ాలో చేరి వాసం ప్రారంభించేశారు. ఇహ ఏం లేదనుకొని పీతాంబరం కూడా కలిసి పోయ్యా .

* * *

ఓ రో రాంబాబు అదివారఫలాలు చూసుకొని అప్పలాజును కలుసుకొన్నాడు అప్పలాజు రాంబాబు ఒరకంట చూస్తూ 'ఏమిటో య్ రాంబాబు దారితప్పి వచ్చినట్లు ఉన్నావ్?' అని అడిగా .

రాం రెండు చేతులు అప్పలాజు భుజాలపై వేయ బోయా వెంటనే అప్పలాజు సీరియస్గా ముఖం పెట్టి రాం బువంక తీక్షణంగా చూశాడు

రాం బు ఆ ప్రయత్నం విరమించుకొంటూ 'అది గా డి.' నేను ఫస్టు క్లాసులో బియ్యే ప్యాసు అయ్యా కదండి! ఎన్ని ఉద్యోగాలకు దరఖాస్తులు పె నా ఇంటర్వ్యూ కార్డులు వస్తున్నాయేగాని అపాయిం మెంట్ కార్డులు రావేమండి!' కొచ్చెన్ మార్కు ముఖం పెట్టి అడిగాడు.

'మ ంచెయ్య మంటావు'

'మీర దైనా సలహా ఇస్తారేమోనని'

ఈ ప లలో అప్పలాజుకు ఏనుగు ఎక్కినంత సంబరం ంది. గల గల నవ్వి 'ఒరేయ్ రాంబాబు నీవు ఒక నే కాలంనాటి వాడవని నాకు తెలుసు. ఏదో రో ముచ్చు నన్ను సలహా అడుగుతావని కూడా తెలుసు. నీ వెత్తిన కనిగాడు నాట్యం చేస్తున్న వల్ల ఇన్నాళ్ళు కలవ లేకపోయావు ఈ నా కనిగాడికి ఆయాసంవచ్చి నట్లుంది! 'అంటూ సిగరెట్టు వెలిగించుకొని ఓ దమ్ములాగి వదిలాడు.

'అలా వెళ్ళి ఆ గాంధి పార్కులో కూర్చుందాముర అంటూ రాంబాబు ముందుకుదారి తీశాడు.

పార్కులో ఓ బెంచిమీద అప్పలాజు రాంబాబు కూర్చున్నారు.

అప్పలాజు మరో సిగరెట్టు వెలిగించుకొని చూడు రాంబాబు నీకు ది జెన్ టిల్మాండ్ పెట్స్ అనగా పది పరమాద్భుత సూత్రాల రహస్యాలు చెప్తాను, నీవు ఇంటర్వ్యూల్లో విజయం సాధించాలన్నా. శీఘ్రాలమిద ఉద్యోగం సంపాదించాలన్నా నా లాగా కాలుమిద కాలు వేసుకొని కూర్చుని సిగరెట్టు తాగుతూ ఓబుర్లు చెప్పాలన్నా, నేను చెప్పే 'ది జెన్ టిల్ మెన్ మంట' అక్షరాల పాటించి తీరాలిసుమా! అప్పుడు వి ప్రభకు తిరుగేపుండదు.

ఓ సారి అప్పలాజు రాంబాబును పైనుంచి క్రిందికి పరకాయించి చూసి ఇదేమిటి పెదవ జుట్టు నీవు ఛీ! ముందుగా ని కార్పును సంస్కరించాలి! తరువాత విన్ను' అంటూ బోధను ఉపక్రమించాడు.

ఖద్దరు బట్టలు వేయవద్దు చిట్టి తండ్రి ఈ ఖద్దరు ఒక్క గాంధి జయంతి నాడే వాడాలి! గాంధి గారిమాటలు ఆచరణలో పెట్టకూడదు ప్రమాణానికే మాత్రం వాడుకోవాలి! కాబట్టి తక్షణమే వీటిని వదిలి మందలో కలనిపో.

ముందు ఈ సూత్రాని అక్షరటుగా పాటించాలి! అత్యవసరం నాయనా'

'నీవు ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు ఉద్యోగం సంపాదించుకోలేకపోయావో కారణం చెప్పనా?' అంటూ నక్కపొడ పొ ్లాన్ని చించుతూ అన్నాడు.

రాంబాబు చెప్పమన్నట్లుగా బుద్ధిగా తల ఆడించాడు.

అప్పలాజు గొంతు సవరించుకొని అటు ఇటు ఓ మారు పరకాయించి చూసి 'విన్ను ఇంటర్వ్యూ చేసేవారు నీకన్నా తక్కువ తెలివి తేటలుగలవాడని గుర్తుంచుకో. ఇంటర్వ్యూ చేసేవారు అడిగే ప్రశ్నలకు ముక్తసరిగా సమాధానాలు చెప్పాలి. తెలుసు ా అని నీకు తెలిసినదంతా ఏకరువు పెట్టావో వాడు నిన్ను త్వరగా బైటకు పంపేందుకు ప్రయత్నిస్తారు! ఎందుకంటె ని వలా తెలిసిందంతా చెప్పవేస్తుంటె వాడు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ పీలౌతాడు. వాడి అహం దెబ్బ తింటుంది! వాడి కది కలుగకుండా చూసుకోవాలి! అవసరమైతే వాడిని మనంకూడ వాడి తరగతి అన్నభావం కలిగించటానికి ప్రయత్నించాలి. ఇది ఇంటర్వ్యూ సైకాలజి! వాడు అడిగిన ప్రశ్నలలో రెండు వంతులు నిజంచెప్పి ఓ వంతు తెలిసినా 'తప్పు' చెప్పాలి! లేకుంటె -ని వన్ని సరిగా చెప్పే వాడు బాధపడిపోతాడు. 'తప్పు' చేస్తే కొంత సంతోషిస్తాయి.

ఈ సైకాలజీ తెలియకనే క్లాసులు సంపాదించి వాడు రోడ్ల వెంట. తెలిసిన నబోటివాడు ఆఫీసులలోను కాలం గడుపుతున్నాడు' అప్పలాజు కొత్తపు సిగరెత్తి రాంబాబు వంక చూశాడు. రాంబాబు బుద్ధిగా వింటున్నాడు.

ఇంటర్వ్యూ గదిలోకి వెళ్ళగానే ఓ చిన్న ఇకిలింపు పారేస్ అంతేగాని నమస్కారం సార్ అని చేతులు కట్టుకోకుసుమా! అట్లాచేశావు నీవు ఎలాంటి 'రికమండేషన్' లేని బాపతు అని ఇక్కే

(మిగతా 16 వ పేజీలో)

ఓ షరతు మీద అంగీకరించి వి. ఉన్న ఊళ్ళో ఉద్యోగం వస్తే సరేనని. ఇప్పటికి దరఖాస్తు పంపి ఇంటర్వ్యూ కోసం ఎదురు చూస్తున్నా. ఎన్ని రోజులయినా ఇంటర్వ్యూకు పిలుపు రాలేదు. అన్నయ్య జోస్యం నిజమవుతుందనుకున్నా. ఆ రోజు ఉదయాన్నే 'పోస్ట్' కోసం ఎదురు చూస్తూ కూర్చున్నా. అంతలో పోస్ట్‌మన్ కార్డు పడేశాడు. అది ఎదురు చూసిన కార్డు అందింది. కాని రేపే అనుకుంటూ అమ్మతో చెప్పాను.

కాని ఇంటర్వ్యూ తలచుకుంటే భయంగా వుంది. మొదటిసారి అనుభవం ఎలావుంటుందో... అని తలపోస్తున్న నాకు అన్నయ్య హడావుడిగా రావటం. అమ్మతో ఏవో చెప్పి వెళ్ళిపోవటం కన్పించింది.

రజ్జూ: రేపు పెళ్ళివారు నిన్ను చూసుకోవటానికి వస్తున్నారు అంది. ఆ మాటలు విన్న నాకు గుండెలో రాయి పడింది. రేపే ఇంటర్వ్యూ. రెండూ ఒకేసారే. అమ్మ బాబోయ్ ఎలా అనుకుంటున్నంతలో "రేపు నీ ఇంటర్వ్యూ మానేయ్' అంది. ఎలాగమ్మా! అన్నా ఏడుపు ముఖంతో.

'ఏమైనాసరే రేపు తప్పకవాళ్ళొస్తారు నీ యిష్టం' అంటూ వెళ్ళిపోయింది.

ఇదేమిటి ఆదిలోనె ఇన్ని వాంతరాలు అనుకుంటూ కొద్దసేపు కంగారుపడి చూశాను. ఆఖరికి గుడ్ గడ్ ఉదయం పదిగంటలకు అమ్మతో చెప్పి ఒప్పించాను.

ఆ రోజు ఉదయం సూర్యోదయం ఎంతో అందంగా కన్పించింది. అన్నయ్య హడావుడిగా అన్ని ఏర్పాటు చేయాలి అని అమ్మతో చెప్పి 'విష్ యూ గుడ్‌లక్' అంటూ వెళ్ళిపోయాడు. ఒక వేళ సెలెక్టయితే అతనికిష్టం వుండదేమో... అయినా ఇంకా నిశ్చయం కాలేదుగా... అన్న ధైర్యంతో బయలుదేరాను. నా తోటి వాళ్ళు చాల మంది వున్నారు. ఫస్ట్‌క్లాసు వచ్చిన వాళ్ళు వున్నారు. ఎలాగయినా సెలెక్షన్ తరువాత తెలుస్తుందిగా.

భోజనం ముగించి మాస పత్రిక చూస్తూ కూర్చున్నా. అప్పుడే రెండయింది అంటూ అమ్మ 'తొందరగా తయారుకా' అని కేకేసింది. అలాగే అంటూ మొహం కడుక్కొని జడ వేసుకొని తయారయ్యాను. రజ్జూ! తొందరగా రావేయ్! అంటూ అన్నయ్య పెళ్ళాడు. కాఫీలు తీసుకున్నాక అమ్మాయిని తీసుకొని రండి' అని పిలిపించింది. అడుగులు తడబడుతూంటె వెళ్ళి కూర్చున్నాను. ఎలాగో ధైర్యంగా అతని వైపు చూశాను. అంతలో ఇంక లోనికెళ్ళమన్నారు.

కిటికీలోంచి చూస్తూ నిలబడ్డాను. రెండు ఒకే రోజు జరిగాయి. ఫలితమెలా వుంటుందో. మరునటి రోజు తెలిసింది ఇంటర్వ్యూలో సెలెక్టు కాలేదని దిగులుగా వున్న నాకు హుషారుగా అన్నయ్య రావటం కన్పించింది. రజ్జూ! 'ఒక దాంట్లో ఫెయిలయ్యావు. కానిగెలవవలసిన దాన్నిగెలిచావుగా' అన్నాడు.

వినమే నవ్వించింది నాకు.

★

* * *

# పాఠకుల ప్రశ్నలకు శ్రీ చిన్నపరెడ్డి సమాధానాలు



ప్రగతి పాఠకుల ప్రశ్నలకు ప్రఖ్యాత సి[illegible]త శ్రీ పి. చిన్నపరెడ్డి యం.ఎస్‌సి. సమాధానాలివ్వటానికి అంగీకరించారని తెల్పటానికి సంతసిస్తున్నాం.

పాఠకులు తమ ప్రశ్నలను "ప్రశ్నలు - సమాధానాలు" శీర్షిక, ప్రగతి కార్యాలయం సూర్యారావుపేట? హనుమవరం-విజయవాడ - 4

అనే చిరునామాకు పంపగోరుతున్నాం.

* * *

# ఎయిత్ వండర్!

[ 14వ పేజీ తరువాయి]

పనిగట్టుకొని అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేసి హడలగొడ్తాడు.'

'పెన్ చొక్కా జేబు ఉన్నది వేసుకో. అందులో ఓ పదిరూపాయల కాగితం మధ్యకు మడిచి పెట్టు. (చెల్లనిదైనా ఫర్లేదు) దాబుగా మాట్లాడు.' ఎటువంటి పరిస్థితులలోను దాన్ని మార్చకు. నీ జేబులో పదిరూపాయల నోటు చూసి నీవు జీతాలు నింపగల సత్తావున్న వాడవని నిన్ను పగటుగా కూర్చొబెట్టి మాట్లాడతాడు.'

'సినీహీరోల పుట్టినతేదీలు, ఎన్నిసినిమాలు నటించారు. ఏ చిత్రం అత్యధిక దినాలు ప్రదర్శించారు, వారికి ఏ బిరుదులు ఉన్నాయి మొదలైనవాటిని కంఠంలో పట్టేయ్!'

'వాడు అధికారంలో ఉన్నవాళ్ళను పట్టుకొని వేళాడు. వాళ్ళు చెప్పినదే వేదమను! చేసేదినాయ్యమన

'ఏ నోటితోను పీమనస్సు విప్పి మాట్లాడకు! చాలా పొడిపొడిగా మాట్లాడాలి.

'చెప్పేది, చేసేది ఎప్పుడూ ఒకటి కాకూడదు! పొగడ్తలు ఏ నోటిలో నానుతుండాలి!'

ఈ సూత్రాలన్ని పాటించినప్పటికినీకు ఉద్యోగం దొరక్కపోతే నన్ను చెప్పుచ్చుకొట్టు. ఉద్యోగం వచ్చిందో కృతజ్ఞతగా చిన్న మందుపార్టీ ఎరేంజ్ చేయ్!'

అప్పల్రాజు అనర్గళంగా ఆయాసంలేకుండా యిచ్చిన తన ఉపన్యాసాన్ని ముగించేసి 'వస్తా' అంటూ వెళ్ళిపోయాడు.

ఇన్నాళ్ళు అప్పల్రాజుని కల్పకుని అతని అమూల్యమైన సలహాలు తీసుకోనందుకు రాంబాబు తనను తానే తిట్టుకొన్నాడు. నెత్తినమొట్టుకొన్నాడు అప్పల్రాజు చెప్పిన విషయాల్ని మరోసారి మననం చేసుకొంటూ అక్కడి నుండి బయల్దేరాడు.

అప్పల్రాజు బోధ చేసిన 'ది టెన్ కమాండ్‌మెంట్స్' రాంబాబు 'మైండ్' మీద బాగాపనిచేశాయి.

* * *

నెల రోజులు తిరక్కముందే రాంబాబు పట్టణ ప్రముఖులందరికి అభిమాన పాత్రుడయ్యాడు! పలుకుబడిగల పెద్దలకు సన్నిహితుడయ్యాడు. ఆర్నెల్లు పూర్తవ్వకముందే ఆంధ్రా బ్యాంకులో 'క్యాషియరయ్యేడు. అంరపూర్ణలక్ష్మి కూతురుగా గల ఆనందరావుకి అల్లుడయ్యేడు. అందుకె రాంబాబు మిత్రులు 'సెవెన్ వండర్స్ అఫ్ ది వరల్డు'లో రాంబాబుకి ఉద్యోగం రావటాన్ని కూడా కలిపి 'ఎయిత్ వండర్స్' చేశారు.

★